# ఈనేల - ఈనీరు

కన్నడమూలం: సరోజా నారాయణరావ్

విమానం బయల్దేరడానికి ఇంకా అరగంట ఆలస్యం ఉందని తెలియగానే మేరీ విసుగ్గా అక్కడేవున్న ఒక కుర్చీలో కూలబడింది. ఎయిర్‌పోర్ట్ సందడిగావుంది. బస్‌స్టాండ్‌లాగ రైల్వేస్టేషన్‌లాగ జనం కిటకిటలాడిపోతున్నారు. ప్రయాణం చేసేవారు ఒకరైతే వాళ్ళకి వీడ్కోలిచ్చేవాళ్ళు పదిమంది. మెడలో దండలు వెయ్యడాలు, కన్నీటితో కౌగలించుకుని వెక్కివెక్కి ఏడవడాలు. . . . . ఎన్నిరకాలో . . . . . ఎంతమందో! అల్లరిగా అరుస్తూ అటు - ఇటు పరుగులు పెట్టే పిల్లలు. . . . .



మేరీకి తను మొదటిసారిగా ఈ వూరు వచ్చినప్పటి సంగతులు కళ్ళముందు కదిలాయి. బొంబాయిదాకా విమానంలో వచ్చి అక్కడి-మంచి రైల్లో ప్రయాణం. . . రెండోమారు వచ్చినప్పుడు. . . అప్పుడూ ఇంతమంది లేరు. . .

బయల్దేరడానికి సూచన రాగానే మేరీ 'హమ్మయ్య' అంటూ నిట్టూర్చి బయల్దేరే వాళ్ళ గుంపులో కలిసింది వెనుదిరిగి చెయ్యి ఊప-డానికి అక్కడెవరూ లేరూ. . .


విమానంలో కూర్చుంది మేరీ విమానం కదలగానే ఆమె మస్తిష్కంలో జ్ఞాపకాల పుటలు తెరచుకున్నాయి. సోమశేఖర్‌ని పెళ్ళి చేసు-

అనువాదం: శర్వాణి

కుని ఈ దేశానికి మొదటిసారి వచ్చినపుడు కొత్త జీవితానికి బాటలు వేసుకుంటూ కొత్త దేశంలో అడుగు పెడుతున్నప్పటి ఉత్సాహానికి మితి అన్నదే లేనట్టుగా ఆనందంతో ఉరకలు వేసింది తనువూ మనసూ కూడా. దానికి తగ్గట్టుగానే జీవితాన్ని ఆనందడోలికల్లో తేలియాడేలాగే రూపొందించుకున్నారు వారు. ఆమె, శేఖర్ ప్రతి పనిని కలిసిమెలిసి చేసుకునేవారు. అనుకోకుండానే వారిద్దరి ఆలోచనలు ఒకేవైపు ప్రవహించేవి. ఆమె అతనికి అన్నివిధాల పక్కా సహధర్మిణి. కాని. . . ఇప్పుడు. . . ఇప్పుడు. . . అతని చావు ఆమెకి తట్టుకోలేని దెబ్బకొట్టింది. రోజురోజుకి బ్రతుకు అర్థశూన్యంగా తయారైంది. ఎవరికోసం తను బ్రతకాలి? ఆఖరికి తమ ఎవరికోసం ఇంకా ఈ దేశంలో వుండాలి? ఆమెని బంధించి ఉంచగలిగే ఏకైక వ్యక్తి ఇప్పుడిహలేడు. భారత దేశానికి వచ్చిన కొత్తలో ఇక్కడి జీవితం, రీతి- రివాజు వీటిని అర్థం చేసుకుని కలిసిపోడానికి శేఖర్ ఎంతగానో సహకరించాడు. అతనికోసం తమా శాకాహారిగా మారిపోయింది. వంటల్ని ఇద్దరూ కలిసి పుస్తకాల్లో చదివి చూసుకుంటూ చేసుకునేవారు. అతని పనుల్లో ఆమెకూడా సాయం చేసేది. వ్రాతపనిలో - వ్యాఖ్యానం, సారాంశం వ్రాసిపెట్టేది. టైప్ చేయడం, కరెస్పాండెన్స్ చూసుకునేది. పిల్లలు పుట్టి వాళ్ళు ఇక్కడ సెటిల్ అయ్యుంటే తమా వాళ్ళకోసం ఇక్కడ వుండగలిగేది. పిల్లలు కూడా లేని తన బ్రతుకు ఒంటరి బ్రతుకయిపోయిందిప్పుడు. . .

స్నేహితులున్నారు నిజమే పనికుర్రాడు రాము తమతో ఎంతో పొందికగా కలిసిపోయినా అతని కుటుంబం అతనికి వుంది.

కాని శేఖర్ పోయాక ఈ సంబంధాలు తనని పూర్తిగా కట్టిపడేసేటంత బలీయంగా లేవు - అనిపించింది. అందుకే తనదేశానికి తిరిగి వెళ్ళిపోవాలని నిశ్చయించుకుంది. ఇప్పుడక్కడ అమ్మ, నాన్న లేరు నిజమే. కాని అన్నయ్య, అన్నయ్య కుటుంబం వుంది. అక్క వుంది. వాళ్ళ మధ్యనుంటే ఒంటరితనం తననంతగా వేధించకపోవచ్చు. ఎవరి మధ్యనవున్నా శేఖర్ లేని లోటు తీరకపోవచ్చు. కాని ఈ సమయంలో 'తనవాళ్ళు' అనే మనషులు కావాలి




తనకి. ఎంతోకాలం అన్యోన్యంగా సంసారం చేసిన ఈ ఇంట్లో ఆ జ్ఞాపకాలన్నీ చుట్టుముట్టి తన దుఃఖాన్నెక్కువ చేస్తున్నాయి. తన ఆలోచనలని తన ఆత్మీయ స్నేహితురాలు విజయకి చెప్తే ఆమె విలువైన సలహా ఇచ్చింది.

మేరీ నీమనసుని నేను అర్థం చేసుకోగలను. కాని ముప్పైయేళ్ళ దీర్ఘకాలంలో చాలా మార్పులొచ్చాయి, నువ్వు నీదేశానికి వెళ్ళు, కాదనను. నీవాళ్ళని చూడు. అక్కడ సంతోషంగా వుండగలననిపిస్తే వుండు. కాని వుండలేననిపిస్తే మాత్రం వెంటనే తిరిగి వచ్చెయ్. ఇక్కడ నీ ఇల్లు - వాకిలి, నీజీవితం నీకుంటాయి. నేను చూసుకుంటానన్నీ. . . .

విజయ అనుభవస్తురాలు. ఆమె బంధువులూ కొంతమంది అమెరికాలో వున్నారు. ఆమె చెప్పింది తనకి సబబుగానే అనిపించింది. కాని తనవాళ్ళ పట్ల తనకి నమ్మకం లేదూ? ఎప్పుడెప్పుడు వాళ్ళని చూస్తానా అని తహతహ. విమానంలో కూర్చున్నా ఏదో ఉద్వేగంతో గుండె నిండిపోయింది. ముప్ఫయ్యేళ్ళ క్రితం విడిచివచ్చిన తన బంధువుల్ని నిజంగా చూడబోతున్నానా, లేక ఇది కలా? అనిపించింది. 'కెంటకి' లో వున్న అన్నయ్యకి, 'బర్మీ' లో వున్న అక్కయ్యకి ఉత్తరాలు వ్రాసింది. వాళ్ళ పిల్లలు, మనుమల కోసం చిన్న చిన్న బహుమతులు కూడా తీసుకుంది. ఇన్నేళ్ళలో తను ఒక్కసారే అక్కడకి వెళ్ళివచ్చింది. అదీ ఇక్కడకి వచ్చిన నాలుగేళ్ళలోపున. . . అప్పుడు అక్కయ్య కూతురు క్యారెల్ మూడేళ్ళ పసిపిల్ల. దానికిప్పుడు పెళ్ళయి పిల్లలుండి వుంటారు. తమా అక్కయ్య పిల్లలు, మనవల్తో కాలక్షేపం చేస్తూ అక్కడే వుండిపోతేసరి. శాన్‌ఫ్రాన్సిస్కో, బర్మీ, కెంటకీ ఎంత అందమైన పేర్లు. . . ఎంత చక్కటి జ్ఞాపకాలు! తీపి గురుతులు. . .

శేఖర్‌ని మొదటిమారు చూసినపుడు నాన్న అన్నారు, "మేరీ, ఇవాళ 'టీ'కి ఒక భారతీయ విద్యార్థిని ఆహ్వానించాను. అతను పక్కా శాఖాహారి. ఏం చేస్తావ్ మరి? " అంటూ.

"ఓ, దానికేం ఒక ఫ్రూట్ కేక్‌ని బేక్ చేస్తాను బిస్కెట్స్, పళ్ళు, ఐస్‌క్రీం చాలుగా."

"ఓ. . . అలాగే చెయ్యి బాగుంటుంది,"

తండ్రి ఈ భారతీయ యువకుడిని గురించి ఇంతకు ముందే పలుమార్లు చెప్పారు, అతని తీక్షణమైన బుద్ధి శక్తి, వినయం, హాస్యప్రియత్వం, మాటల చాతుర్యం వీటిని గురించి చెప్పేవారు. తన తండ్రి అంత సులువుగా ఎవరినీ పొగిడే మనిషి కారు. ఈ కారణాల వల్ల మేరీకి కూడా ఈ భారతీయ యువకుడిని చూడాలన్న కుతూహలం వుండేది. ఆ రోజు సంభాషణంతా శేఖర్ వ్రాస్తున్న పేపర్ గురించే జరిగింది. స్విస్ గవర్నమెంట్ & బ్రిటిష్ సివిల్ సర్వీసెస్ గురించి వ్రాస్తున్నాడు. పోయిన వారమే ఆయా దేశాల కౌన్సిలర్‌లని

## నటనలో జీవించేవాడు సంజీవకుమార్

సంజీవ్‌కుమార్ : కాలగతిలో తిరిగిపోయిన ఒక అందమైన పేజీ. ఆయన తను వేసిన పాత్రలతోనే ప్రజలను మైమరపించటం కాక, తనుచేసే పాత్ర స్వభావం చూసే ఆయనే Inspire అయ్యేవాడు. వాటిలో నయాదిన్ నయారాత్, ఖిలోనా, కోషిష్, రామ్ తేరీ కిత్నీనామ్, ఆంధీ, పరిచయ్ కొన్ని. తనకు తాముగా ఒక ఇమేజ్‌కు అతుక్కుపోవడం ఆయనకు ఇష్టముండేది కాదు. ఒక చడ్డీ వేసుకుని నీళ్ళలో దూకడానికి కూడ జంకలేదు ఆయన 'పతీ పత్నీ ఔర్ వో' అనే సినిమాలో పాత్రను న్యాయం జరిగేలా మాత్రమే ఆయన చూసేవారు. ఆయన కిష్టమైన హీరోయిన్ జయబాధురి. ఆమె ఓ సినిమాలో నటిస్తూంటే అది ఆ సినిమాకే ప్లస్ పాయింటు. 'సంఘర్ష్' సినిమాలో దిలీప్‌కుమార్‌తో ఆయన నటన ఒక కళాఖండం.

కలుసుకోడానికి శాన్‌ఫ్రాన్సిస్కోకి వెళ్ళడం, భారతంలో బ్రిటీష్ వారిపాలన, భారతదేశం గురించి అమెరికన్ల ధోరణి వీటిని గురించి మాట్లాడారు. మర్యాదకోసం అన్నట్లుగా తనతోను ఒకటిరెండు మాటలు మాట్లాడాడంతే. వెళ్ళేముందు "కేక్‌తోబాటు మిగతా అన్నీ ఐటమ్స్ చాలా బాగున్నాయి. ఐ హేడ్ ఏనీ ఇంటరెస్టింగ్ ఎండ్ ఎంజాయ్‌బుల్ ఈవెనింగ్" అన్నాడు. సౌమ్యమైన అతని నడవడిక తెలివితేటలవల్ల కలిగిన ఆత్మవిశ్వాసం, నలుపు తెలుపు కాని ఛాయగల ఈ భారతీయ యువకుని పై మేరీకి గౌరవాదరాలు కలిగాయి. అతను "ఒకరోజు మీరు నా అతిథ్యాన్ని స్వీకరించాలి" అన్నాడు.

మేరీ, తండ్రి శేఖర్ గురించి చెప్పేటప్పుడు ఎక్కువ ఆసక్తి కనపరచ సాగింది. కొన్ని నెలలు గడిచాక ఫిబ్రవరి నెలలో ఒకరోజు శేఖర్ మర్నాడు రామకృష్ణ సెంటర్‌కి రావల్సిందిగా ఆహ్వానించాడు. ఆ సెంటర్ గురించి ఇదివరకు విన్నదిగాని, ఎప్పుడూ అక్కడికి వెళ్ళింది లేదు. వెళ్ళాలన్న కుతూహలమూ లేదు. ఇప్పుడు శేఖర్ ఆహ్వానించగానే సంబరం కలిగింది. సుమారు వందమందిదాకా చేరారక్కడ. మధ్యాహ్నం మూడు గంటల నుంచి ఐదున్నర వరకూ అంటే సుమారు రెండున్నర గంటల పాటు పూజ జరిగిందక్కడ. పూలు, అగరువత్తుల పరిమళం వాతావరణం నిండా అలుముకుంది. ఒక పట్టుపంచ, అంగవస్త్రం ధరించిన స్వామి భగవద్గీతలోని కొన్ని శ్లోకాలను చదివారు ఇంగ్లీష్‌లో వున్న కొన్ని సూక్తులను అమెరికన్ భక్తులు స్వామివారికి విన్నవించారు. రకరకాల పళ్ళు, బాదామి, ఖర్జూరం, పంచామృతాలని నైవేద్యం పెట్టి అక్కడున్నవారికి అందరికీ పంచిపెట్టారు. తరువాత స్వాములవారు అందర్నీ పలుకరిస్తూ శేఖర్ దగ్గర కొచ్చి, "ఎలా వున్నారు? ఇంటర్‌నేషనల్ హౌస్‌లోనే వున్నారా? మీకు అక్కడ అన్నీ సౌకర్యంగానే వున్నాయా?" అని అడిగారు.

శేఖర్ వినయంగా అంతా బాగుందని చెప్పాక మేరీని, ఆమె తండ్రినీ పరిచయం చేసాడు. స్వాములవారు వాళ్ళని అప్పుడప్పుడు వస్తూండమని కోరారు. పూజ జరుగుతూ వుండగా మేరీ ఒకటి రెండుసార్లు శేఖర్ వేపు చూసింది. తనకన్న కొన్ని అంగుళాలు మాత్రమే పొడుగ్గావున్నా, ఆరోగ్యంగా మంచి పర్సనాలిటీతో వున్నట్టు అనిపిస్తున్నాడు. గంభీరమైన ముఖముద్ర అయినా, పెదవులు నవ్వడానికి సిద్ధంగా వున్నట్టుగా అనిపిస్తాయి... మేరీకి అతనిపట్ల ఆకర్షణ పెరిగింది. వాళ్ళ స్నేహం ప్రేమగా మారటం, పెళ్ళికి దారితీయడం అన్నీ త్వరత్వరగా సహజంగా జరిగిపోయాయి. ఆ విషయం తల్చుకుంటే మేరీకి ఎంత ఆశ్చర్యంగా వుంటుందో. శేఖర్‌ని ఒక వ్యక్తిగా, మేధావిగా అతని సుగుణాలిని మెచ్చుకునే ఆమె తండ్రి. . . దేశం, జాతి, మతం అంటూ మాట్లాడి ఆమె నిర్ణయానికి అడ్డు చెప్పలేదు. మేరీకి తెలిసినట్టుగా అక్కడొకరు, ఇక్కడొకరు అమెరికన్ అమ్మాయిలు మటుకే ఏషియన్స్‌ని పెళ్ళి చేసుకున్నారు. ఇటీవల మేరీ స్నేహితురాలొకామె జపానీయుణ్ణి పెళ్ళి చేసుకుంది. భారత దేశస్థుడిని పెళ్ళి చేసుకుని ఆదేశానికి వెళ్ళిన వాళ్ళెవరి పరిచయమూ లేదు తనకి. ఒక ఆదివారం శేఖర్ తనని ముప్పై మైళ్ళ దూరంలో వున్న బెల్‌మాంట్‌కి తన స్నేహితుడింటికి తీసుక వెళ్ళాడు. స్నేహితుడు వేద్రవత్‌ని, భార్యనీ పరిచయం చేసాడు. ఆమె అమెరికన్ మహిళ. వాళ్ళకి మూడు సంవత్సరాల బాబు. కృష్ణ అని పేరు పెట్టుకున్నారు. వేద్రవత్ పెద్ద కంపెనీలో పని చేస్తున్నాడు. ఇండియాకి తిరిగి వెళ్ళే ప్రశ్నే లేదు వాళ్ళకి. ఆమె ముస్తాబులో మాట, పలుకూ - దేనిలోనూ మార్పుతెచ్చుకోవలసిన అవసరంలేదు వాళ్ళకి. మెడలో ఒక బంగారు గొలుసు, దానికున్న పతకం మీద 'ఓం' అన్న అక్షరం వుంది.

> శేఖర్‌ని ఒక వ్యక్తిగా, మేధావిగా అతని సుగుణాలని మెచ్చుకునే ఆమె తండ్రి ..... దేశం, జాతి, మతం అంటూ మాట్లాడి ఆమె నిర్ణయానికి అడ్డు చెప్పలేదు.

(తరువాత తాము ఇండియాకి వచ్చాక శేఖర్ తనకీ అలానే గొలుసు చేయించి దానికి చిన్నగా ముచ్చటగా వుండే మాంగల్యాన్ని కూడా చేయించి పెట్టాడు.)

తమ పెళ్ళి ఒక చిన్న సమారంభంలాగ సింపుల్‌గా జరిగింది. అన్నయ్య, అక్కయ్య, ఆమె భర్త వచ్చారు. తండ్రి దగ్గర స్నేహితులు కొంతమంది, శేఖర్ స్నేహితులు నలుగురైదుగురు వచ్చారు.

తన పెళ్ళికి తండ్రి ఏ అడ్డమూ చెప్పకపోయినా అక్క జేన్ తన సందేహాన్ని వ్యక్త పరచకుండా వూరుకోలేదు. పెళ్ళి చేసుకుని ఎక్కడో దూరపు భారత దేశానికి తన

చెల్లి వెళ్ళిపోవడమంటే జేన్‌కి భయం పట్టుకుంది. ఇటీవల ఒక పత్రికలో హిందూ ధర్మం గురించి ప్రచురితమైన వ్యాసంలో చదివిందామె. "హిందువులు వీటన్నింటినీ నమ్ముతారు." అనే శీర్షిక క్రిందపడిన సుదీర్ఘ వ్యాసముంది. ఆడవాళ్లు అశ్వత్థ వృక్షానికి పూజలు, ప్రదక్షిణలు చెయ్యడం, పుట్టలో పాలు పొయ్యడం, మారెమ్మని నెత్తిమీద ఎక్కించుకొని వూరేగించడం గొర్రెల్ని, మేకల్ని బలులివ్వడం --- వీటిని మరి కాస్త ఉత్ప్రేక్షించి బొమ్మలతో సహా ప్రచురించారు. అది చదివి మేరీకూడా కాస్త భయపడిన మాట నిజమే. ఆ సాయంత్రం శేఖర్ వచ్చినప్పుడు తండ్రి తనే మాటల్లో శేఖర్‌తో ప్రస్తావించాడు. శేఖర్ నేనూ ఆ వ్యాసాన్ని చదివాను. హిందూమతం అంటే కేవలం ఆ వ్యాసంలో ఉన్నవే అయ్యుంటే అది అన్నన్ని ఒడిదుడుకులకి తట్టుకొని శతాబ్దాల తరువాత కూడ నిల్చి వుండేది కాదు" అని వివరించాడు.

మేరీ జుట్టు పెంచుకుని, పిన్నులు పెట్టుకుని ముడి వేసుకోవడం, చక్కగా చీరె కట్టుకోవడం అలవాటు చేసుకుంది. ఇప్పుడిప్పుడు ఇండియాలో అమ్మాయిలు రకరకాల డ్రస్సులు వేసుకోవడం అలవాటు చేసుకుంటున్నా, అప్పటి పరిస్థితులు వేరు. పది పన్నెండేళ్ళ అమ్మాయిలు కూడా ఓణీలు, చీరెలు కట్టేవారు. తను భారతదేశంలో అడుగు పెట్టినప్పట్నుంచి భారతీయురాలిలాగే జీవించింది.

తరువాత జేన్‌తో, మీరేమీ భయపడక్కర్లేదు. మీ చెల్లెలు ఇండియాలో సుఖంగా వుంటుందని భరోసా ఇచ్చాడు.

తండ్రిని వదిలిపెట్టాలని బెంగగా వున్నా కొత్తదేశం, కొత్త జనాలని చూడాలన్న ఉత్సాహం, కుతూహలం, శేఖర్ పరిచయం ఆమెలో ధైర్యాన్ని కలిగించి నూతనోత్సాహాన్ని నింపాయి. ఆమె అదృష్టం బాగుండి, శేఖర్ కుటుంబ సభ్యులు ఆమెని ఏ పేచీలు పెట్టకుండా తమలో కలుపుకుని ఆప్యాయంగా చూసుకున్నారు.

మేరీ జుట్టు పెంచుకుని, పిన్నులు పెట్టుకుని ముడివేసుకోడం, చక్కగా చీరె కట్టుకోడం అలవాటు చేసుకుంది. ఇప్పుడిప్పుడు ఇండియాలో అమ్మాయిలు రకరకాల డ్రస్సులు వేసుకోడం అలవాటు చేసుకుంటున్నా, అప్పటి పరిస్థితులు వేరు. పదిపన్నెండేళ్ల అమ్మాయిలు కూడా ఓణీలు, చీరెలూ కట్టేవారు. తను భారత దేశంలో అడుగు పెట్టినప్పట్నుంచి భారతీయురాలిలాగే జీవించింది.

విమానం వివిధ దేశాలమీదుగా ఎగురుతూ వెళ్తూంటే, తను, శేఖర్ ఇండియా వచ్చేటప్పుడు త్రోవలో ఫ్రాన్స్, స్విట్జర్లాండ్, ఇటలీ దేశాలలో తిరగటం నిన్నమొన్నటి సంగతిలా తాజగా గుర్తుంది. స్విట్జర్లెండ్‌లో తనకోచిన్న వాచి కొనిపెట్టాడు. జ్ఞాపకాల దొంతరలు ఆమె కళ్ళముందు నాట్యం చేసాయి.

గతంలోంచి వాస్తవంలోకి దిగివచ్చిన ఆమె న్యూయార్క్ నుండి నేరుగా కెంటకీకే వెళ్ళింది. వాళ్ళ అన్నయ్య విశాలమైన ఇల్లు, ఇంటిని ఆనుకునే వున్న పళ్ళతోట, అతని గుర్రాలు, వీటన్నింటినీ తల్చుకున్నప్పుడు తను అక్కడే ఉన్నా ఉండిపోవచ్చనిపించింది. లూయీ విల్ ఎయిర్‌పోర్ట్‌లో రిచర్డ్‌ని చూడగానే ఆమె గుండె ఉద్వేగంతో కొట్టుకుంది. అతని జుట్టు బాగా నెరిసింది. కొంచెం బాల్డ్ అయింది. నిజమే, కాని మొహం మీద ఆ స్నేహభావం, మమత అలాగే వున్నాయి. అతను మేరీ భుజం చుట్టూ చేతులు వేసి ఆనందంగా ఆహ్వానించాడు.

కొన్ని నిమిషాల్లోనే ఇల్లు చేరుకున్నారు. గుమ్మంలో అతని భార్యా పిల్లలందర్నీ చూస్తాననుకున్న మేరీకి బావురుమంటూ స్వాగతమిచ్చిన ఇంటిని చూసి చాలా నిరాశ కలిగింది. ఇద్దరు ఆడపిల్లలు పెళ్ళిళ్ళు చేసుకుని వేరే వూళ్ళల్లో వున్నారు. పెద్దకొడుకు వియత్నాం యుద్ధంలో చనిపోయాడని, చిన్న కొడుకు చదువుమీద ఆసక్తిలేక ఇల్లు వదిలివెళ్ళిపోయి కొన్నేళ్ళు అయిందని, ఇప్పుడు ఎక్కడున్నాడో తెలియదనీ చెప్తుంటే రిచర్డ్ కంఠం నిర్వికారంగా వుంది. పెళ్ళయిన కొత్తల్లో మేరీ, శేఖర్ ఇక్కడికొచ్చినప్పుడు ఇల్లు ఎంత సంభ్రమంలో కళకళ్ళాడిందో గుర్తొచ్చింది. అప్పుడు రిచర్డ్ ఐదుమైళ్ళ దూరంలో వున్న ఓహియో తీరంలో ఒక ఇంట్లో ఉండేవాడు. వీళ్ళని అక్కడకి తీసికెళ్ళి రెండు రోజులుంచుకున్నాడు. అతడి స్వంత బోట్‌లో నదిలో విహరించడం ..... అప్పుడు తాము తీయించుకున్న అందమైన ఫోటో ఇప్పటికీ తన దగ్గరుంది. ఆ అపురూపమైన రోజులు మరవడానికి వీలులేనివి.

మెక్సికన్ పిల్ల ఒకమ్మాయి ఇంటిపని చేస్తోంది. మేరీ ఇండియా నుంచి వస్తోందన్న ఆనందంలో ఆ అమ్మాయి మిరియాలు, కారం ధారాళంగా వాడేసింది వంటకాల్లో.

నదీతీరానికి వెళ్దామా? అన్న రిచర్డ్ మాటకి మేరీ వద్దంది. మర్నాడు మేరీ వద్దంటున్నా లింకన్ జన్మస్థలానికి తీసికెళ్ళాడు. ముప్పై అయిదుమైళ్ళ త్రోవ పొడుగునా రమ్యమైన దృశ్యాలు కన్నుల పండుగ చేస్తున్నాయి. త్రోవలో బ్యాండ్ టౌన్‌లో ఆగి, 'మై ఓల్డ్ కెంటకీ హోమ్' ని చూసి అక్కడి ఒక పురాతనమైన రెస్టారెంట్‌లో భోజనం చేసారు. చాలా ఏళ్ళ తరువాత తన ఇంటికి వచ్చిన చెల్లెల్ని రిచర్డ్ బాగానే చూసుకున్నాడు. భోజనం చేసేటప్పుడు అతను స్వయంగా ఆమె ప్లేట్‌లోకి వడ్డిస్తూ, "మరి కాస్త తిను, నీకేం ఇష్టమో అవే చేయిద్దాం" అనేవాడు. తోటలోంచి మంచిపళ్ళు తనే కోసి తెచ్చి ముక్కలుగా తరిగి అందించేవాడు. అయినా నాలుగైదురోజులు గడిచేసరికి ఇక అక్కడ్నుంచి బయల్దేరి పోదామనిపించసాగింది మేరీకి. ఇండియా నుంచి వచ్చేటప్పుడు, అన్న ఇంట్లోనే వున్నా వుండిపోవచ్చుననుకున్న మేరీ అభిప్రాయం పూర్తిగా మారిపోయింది.

ఆరోజు రాత్రి ట్రెయిన్‌లో వెళ్ళాలని నిశ్చయించుకుంది మేరీ. మధ్యాహ్నం ఏదో చెప్పాలని రిచర్డ్ గదిలోకి వెళ్ళింది మేరీ. ఈజీ చెయిర్‌లో కూర్చున్న రిచర్డ్ ఏమిటన్నట్టు ఆమెవేపు చూసాడు. మొండిగా వున్న అతని ఎడం కాలు చూసి నోటమాటరాలేదు మేరీకి. కాస్త ఆగి "ఇదేమిటి?" అంది ఆశ్చర్యంగా.

"నీకు చెప్పకూడదనుకున్నాను మేరీ నాలుగేళ్లయింది. ఆక్సిడెంట్‌లో జరిగిందిలా అయితే ఇప్పుడు దీనిగురించి నాకేమీ అనిపించదు. కృత్రిమం అయినా నన్ను నడిపించే కాలొకటుంది. డ్రైవింగ్ చెయ్యగలను. నువ్వే

చూసావుగా!" అని నవ్వాడు. ఆమె నవ్వలేదు. రాత్రి అతనే ఆమెని స్టేషన్‌కి తీసికెళ్ళాడు. ఆమె రైల్లోనే ప్రయాణం చెయ్యడానికి మరొక ముఖ్య కారణం ఇదివరకు తను, శేఖర్ ఇటు-వేపు రైల్లోనే ప్రయాణం చేసారు. వేలాది మైళ్ళ ప్రయాణంలో కనిపించే అద్వితీయమైన ప్రకృతి దృశ్యాలు వర్ణింప శక్యం కానివి.

మూడురోజుల ప్రయాణం తరువాత ఆమె బర్లిన్ చేరుకుంది. తిన్నగా హోటల్‌కి వెళ్ళి దిగింది. అక్కయ్య స్టేషన్‌కి ఎందుకు రాలేదు? తను వస్తున్నట్టు లూయీవిల్ నుండి టెలిగ్రాం పంపింది కూడా. రిచర్డ్ పరిస్థితిని చూసి ఆమె మనసు చాలా నొచ్చుకుంది. ఇహని-పుడు అక్కయ్య ఎలావుందోనని ఆందోళనగా వుంది. వీళ్ళందరూ తనకి ఉత్తరాలు వ్రాయడమే అరుదు. ఎప్పుడో వ్రాసే ఉత్తరాలలో స్వంత కష్టసుఖాలేమీ వ్రాసేవారు కాదు. మరుసటి-రోజు అక్కయ్య చిరునామా చేత్తో పట్టుకుని ఆమెని చూడ్డానికి బయల్దేరింది. పాత జ్ఞాప-కాలు ఆమెని చుట్టుముట్టాయి. ----- యూనివర్సిటీ క్యాంపస్, రామకృష్ణా సెంటర్ ------ శేఖర్.

ఆఖరికి అక్కయ్య ఇచ్చిన అడ్రస్ వున్న కట్టడం ముందు నుంచునేసరికి మేరీ ఆశ్చ-ర్యానికి మేరలేకపోయింది. అదో వృద్ధ-గృహం. వయో వృద్ధులైనవారు వృద్ధ గృహాల్లో వుండటం ఆదేశంలో అరుదైన విషయం కాకపోయినా తన అక్కయ్య ఇలా వుండివుం-టుందని ఆమె ఊహించనైనా ఊహించలేదు. విజిటర్స్ రూమ్‌లో కూర్చుని అక్కకోసం కబు-రు పెట్టింది. నెమ్మదిగా నడచి వచ్చిన అక్కయ్య భారతీయ దుస్తుల్లోనే వున్నా చెల్లాయిని చూసి ఆనందంతో అంత దూరానవున్న భారతదేశం నుంచి ఈ అక్కయ్యని చూడ్డానికి వచ్చారా మేరీ" అని ప్రేమగా కౌగలించుకుంది. మేరీ కన్న వయస్సులో మరీ పెద్దది కాకపోయినా ఆమెలో వార్ధక్యం మీద పడ్డట్టుగా కనిపిస్తోంది. కాలపు దెబ్బలకి తట్టుకోలేక పాడుబడిన ఇంటిని గుర్తుకు తెస్తోంది. మేరీకి ఏడుపు ఆగలేదు. కాస్త స్థిమితపడి అక్కకోసం తను ఇండియా నుంచి తెచ్చిన ఉన్ని శాలువను కప్పింది. ఆమె ఆనందంగా ఆ మృదువైన షాల్‌ని, దానిమీద చేసిన అందమైన పనితనాన్ని మెచ్చుకుంది.

మీ దేశంలో ఇంకా ఉమ్మడి కుటుంబాలు వున్నాయా? అని అడిగింది అక్క.

"నగరాల్లో పరిస్థితి మారుతోంది. కాని పల్లెల్లో ఇంకా పాత విలువలకి స్థానం ఉంది." అంది మేరీ.

ఇక్కడ కూడా అక్కడొకరు, ఇక్కడొ-హరూ పిల్లలు, మనవలతో కలిసిసుఖంగా వుండే వాళ్ళు వున్నారు. మాలో ఒక పదహారు మందిమి కలిసి మేమే ఈ ఓల్డేజ్ హోంని నడుపుతున్నాం".

అక్కయ్య తన పిల్లల గురించిగాని, మన-వల గురించిగాని ఏమీ చెప్పుకోలేదు. "మేరీ నువ్వు ఇక్కడున్నన్ని రోజులూ నేను నీతోబాటే వుంటాను. మనం ఒకసారి స్యాన్ ఫ్రాన్సిస్కో కూడా వెళ్ళివద్దాం." అంది తనూ మేరీ వున్న హోటల్‌కే వచ్చేసింది. మేరీకి కాస్త నెమ్మది కలిగింది. కాని ఇప్పుడామెకి ఇక్కడికొచ్చిన ఉత్సాహం అంతా దిగిపోయింది. స్యాన్-ఫ్రాన్సిస్కో లోని ఆకాశాన్నంటే హర్మ్యాలు, కళ్ళు మిరుమిట్లు గొలిపే దీపాలు, ఆ అందాలు అన్నీ అర్థహీనంగా కనిపించాయి. అక్కడి వైభవం నిండిన ఆ బ్రతుకులో తను పరాయి-దానిలా దారితప్పినదానిలా అనిపించిందామెకి. అక్కయ్యతోనో అన్నయ్యతోనో ఉండిపోదామని నిశ్చయించుకు వచ్చిన ఆమెకి ఇప్పుడిహ వెంటనే తమ వూరికి, తను, శేఖర్ కలిసి తమదిగా చేసుకున్న ఇంటికీ వెనుదిరిగి వెళ్ళిపోవాలన్న కోరిక కలిగింది. అక్కయ్యని, అన్నయ్యనీ అడగాలనుకున్న ప్రశ్నలని ఆమె అడగలేదు. బదులు చెప్పాల్సివస్తే వాళ్ళు అంతకుముందు అనుభవించిన బాధలన్నీ మళ్ళీ అనుభవించి-నట్టవుతుందని ఆమెకి తెలుసు. ఇంత జరిగాక ఆమె పాతస్నేహితులనిగాని, బంధువులనిగాని చూడాలన్న ఇచ్ఛ కలుగలేదు. చెల్లెలు మనసులో పడుతున్న మథనం అక్కకి అర్థమైంది.

"మేరీ, మన పాత స్నేహితులు ప్రొ|| రాల్స్ ఎలిసన్ అస్తమానూ నీ గురించే అడుగు-తుంటారు. నీ ఇండియన్ సిస్టర్ ఎలావుంది?" అంటూ అప్పుడప్పుడు నాకు ఫోన్ చేస్తుంటారు. క్రిస్మస్‌కి, న్యూఇయర్‌కి వాళ్ళింటికి తీసికెళ్తూ వుంటారు. వాళ్ళొక్కరింటికి మాత్రం వెళ్దాం అని సూచించింది. అంతేకాదు బలవంతంగా తీసికెళ్ళింది కూడా.

ఎనభై ఏళ్ళ ఆయన ఆరోగ్యంగా బాగు-న్నారు. ఇంట్లో ఆయన పెద్దకొడుకు, కోడలు, మనవలు అందరూ వున్నారు. పెద్దాయనంటే

నేనూ మా ఆవిడ గదిలోకి చేరితే చాలు, భలే ఆడుకుంటాంలే అన్నాడు సుందరం.

ఇదంతా వింటున్న సుబ్బారావుకి ఆ మాటల్లో బూతు ధ్వనించి చెప్పడానికి సిగ్గులేదూ ఛీఛీ అన్నాడు.

సుందరం ముఖం చిన్నబోయింది. పిగ్గెం దుకండీ - నేనూ మా ఆవిడా చక్కగా పేకాడు కుంటాం. గెలిచినవాడు ఓడిన వారికి రెండుత న్నులో, మూడు గుద్దులో వెయ్యాలి.

"మరి నువ్వెప్పుడయినా ఓడిపోయావా?" సుబ్బారావు హడావుడిగా అడిగాడు.

"ఎన్నిసార్లో! మా ఆవిడ తన్నడానికే ఇష్టప డుతుంది. అవి బయటకు భలే వినిపిస్తాయిలే!"

అందులోనూ బూతే వినబడి సుబ్బారావు గట్టిగా అరిచాడు "ఓరి గాడిదా!" అని.




అందరికీ ఎంతో గౌరవం. మేరీకి ఆ కుటుంబాన్ని చూసి ఎంతో సంతోషం కలిగింది. తాను తన అక్కయ్య, అన్నయ్య వాళ్ళ పిల్లలకి అనుకుని కొన్న వస్తువుల్ని బహుమతిగా ఎలిసన్‌గారి మనవలకిచ్చింది.

ఇలాంటి కుటుంబాలింకా ఉన్నాయని' చూపించాలనే అక్కయ్య తననిక్కడికి తీసుకొచ్చిందని ఆమెకి అర్థం కాకపోలేదు.

* * *

విజయకి ముందే తన రాక గురించి తెలుపటం వల్ల ఆమె భర్త, పిల్లల్తో కలిసి ఎయిర్‌పోర్ట్‌కి వచ్చింది. మేరీ ఉత్తరాల వల్ల విజయకి ఆమె అక్కయ్య, అన్నయ్యల గురించి తెలిసింది. ఆరోజు ఆమెతోనే గడపడానికి నిశ్చయించుకుంది. ఆరోజు దీపావళి అన్న కారణం చేత రాము విందు భోజనం తయారు చేసాడు. ఇల్లంతా అందంగా వుంది. మూలగా వున్న బల్లమీది ఫ్లవర్‌వాజ్‌లో అందమైన గులాబీలు అమర్చాడు రాము. ఆరోజు సాయంత్రం విజయ పిల్లలు, రాము పిల్లలు ఇంటిముందు దీపాలు వెలిగించి టపాకాయలు కాల్చారు.

మర్నాడు ఉదయం మేరీ లేచేసరికి ఎప్పటిలా తన రుచికి తగ్గట్టు కాఫీ, దినపత్రిక తీసుకుని వచ్చాడు రాము. అతడు తెచ్చి అందించిన షాల్ కప్పుకుని, వెచ్చగా కూర్చుని పత్రిక తెరిచింది మేరీ. ఎక్కడో నలుగురి హత్య, మత కలహాలు, స్ట్రైక్‌లూ ---- అంతే ------ మంచి చెడూ ప్రతిచోటా ఉండేవే. ఒకప్పుడు తన దేశంలో అంత సమృద్ధి మధ్యకూడా తనకి వెలితికనిపించింది. ఇప్పుడు ప్రపంచంలో అన్నిదిక్కుల నుంచీ ఆ సంపత్భరితమైన దేశానికి, అమృతప్రాయమైన వస్తువులున్న ఆ చోటికి ఎంతమందో ఆనందంగా వలసపోతూనే వున్నారు. కాని తనకక్కడ ఊపిరి ఆడనట్టుగా అయింది. భారత దేశంలో ఎన్నో ఏళ్ళగా నివసిస్తున్నందువల్ల, వయసు పైబడ్డ కారణాన, తన స్వభావం వల్ల అలా జరిగుండవచ్చు. తన భర్త దేశమై, ఇప్పుడు తన దేశము అయిన ఈ దేశం, ఈ ఇల్లు, ఈ పరిసరాలనుండి తను వేరు కావడానికి, విడివడ్డానికి వీల్లేనంతగా కలిసిపోయింది తను. ఈ నిజం ఇప్పుడామె అంతఃకరణానికి బాగా అర్థమైంది. ☆



## 'రే' సినిమా జాగరణ్

'జాగరణ్' సత్యజిత్ రే తీయాలని ప్లాన్ చేసిన సినిమా. అయితే షూటింగ్ మొదలవకుండానే రే చనిపోయాడు. ఇప్పుడు సత్యజిత్ రే కొడుకు సందీప్ రే తన తండ్రి గౌరవార్థం ఈ సినిమాని పూర్తి చేయాలని సంకల్పించాడు.

గ్రామీణ ప్రాంతంలో పనిచేయలేక అల్లాడిపోయిన ఒక డాక్టరు కథ ఈ 'జాగరణ్.' సౌమిత్రీ ఛటర్జీ ఆ డాక్టరుగా ప్రధాన పాత్రలో నటిస్తున్నాడు.

సందీప్ భార్య లోలిత ఈ సినిమాకు కాస్ట్యూమ్స్ డిజైన్ చేస్తోంది.

BENZER
TAILORS
PROP. S.K. SUBHANI & Bros
Opp : URVASI BOOKING
Durgivari Street Gandhinagar
VIJAYAWADA-520003